# బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం

**దూదేకులకు అండగా ఉన్నా.. గెలిపించండి**

**ఖమ్మంను ఎంతో అభివృద్ధి చేశా**

**దూదేకుల ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ**

ఖమ్మం, నవంబర్ 23: దూదేకుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడింది మీ అజయ్‌ఖాన్ మాత్రమేనని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరం పార్శిబంధంలో దూదేకుల సంఘం టౌన్ అధ్యక్షుడు ఉస్మాన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. ముస్లిం, మైనారిటీ, క్రైస్తవులను కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్‌గానే చూసిందని, మీ సమస్యలను కాంగ్రెస్ ఎనాడూ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశానన్నారు. మీరు నా కుటుంబ సభ్యులు, ప్రతి డివిజన్లో మీకు ప్రాధాన్యమిచ్చానని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆసరా పెన్షన్లు అందజేశామ్నరు. మసీదులు, మదర్సాలకు ఆర్థిక సాయం చేశా అని, కరోనా సమయంలో ఇంటింటికీ నిత్యావసర సరుకులు అందించానని గుర్తు చేశారు. ఖమ్మంలోని పేదలకు 2500 డబుల్ బెడ్రూంలు ఇచ్చానని, ప్రభుత్వం వచ్చాక ఇంటి స్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి గృహలక్ష్మి ద్వారా మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామని అన్నారు. ఇంటిముందు అభివృద్ధి, కంటి ముందు అభ్యర్థి నగరం మొత్తం తిరిగాను అని, ఇంటింటికి వచ్చి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇచ్చిన మంత్రి ఎవరైనా ఉన్నారా.. ఒక్కసారి గమనించండి అన్నారు. ఖమ్మం మరింత అభివృద్ధి చేసుకొని హైదరాబాద్ తర్వాత చక్కటి నగరం చేయాలన్నదే నా లక్ష్యమని అన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనించాలని, అన్ని టౌన్లలో రోడ్ల ను డ్రైనేజీలను జిమ్, పార్కులను గొప్పగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. మొదటి బ్యాలెట్‌లో ఒకటో నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు ఆళ్ల నిరీషా, ప్రశాంతలక్ష్మి, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్ షేక్ షకీన, దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సిద్దా సాహెబ్, ఎస్కే యాకూబ్‌బాబా, తాజ్ ఉద్దీన్, అమరగాని వెంకన్న, ఇస్మాయిల్, బాబా, రంజాన్ అలీ, సుల్తాన్, ఉస్సేన్ భీ, నాజర్, సైదులు, ఇస్మాయిల్, సైదాబీ ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్



ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 23: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నగరం 37వ డివిజన్ కమాన్ బజార్, కస్బా బజార్‌లోని వ్యాపార సముదాయంలో గురువారం రాత్రి షాప్ టుషాప్ ప్రచారం నిర్వహించారు. చిరు ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. చిన్నారులు, మహిళలు అజయ్‌కుమార్‌తో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. వారికి సెల్ఫీ ఇచ్చి తనకు ఓటు వేయాలని కోరారు. ఖమ్మం నగరంలో వర్తక, వాణిజ్య వ్యాపారులు సజావుగా సాగేందుకు చిత్తశుద్ధితో పని చేశానని గుర్తు చేశారు. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల మందకోడిగా ఉన్న వ్యాపారాలు వ్యాప్తి చెంది అనేక దుకాణాలు, షోరూమ్స్ ఇక్కడికి వచ్చాయని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు తమ జీవన విధానాలకు అనుగుణంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకుని మంచి స్థితికి వచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మీకు అండగా నిలిచిందని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఖమర్, షౌకత్ అలీ, గార్లపాటి సంతోష్, టౌసిఫ్, వినోద్ లాహోటి, అజీజ్, వీరేశ్ గౌడ్, గణేశ్, ఫారుక్, గౌరీ, నజీముద్దిన్, షకిన, నాగేశ్వరరావు ఉన్నారు.

## అబాకస్ పోటీల్లో హార్వెస్ట్‌కు ప్రథమ స్థానం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 23: అబాకస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన నందన్‌రెడ్డి చాంపియన్ ఆఫ్ చాంపిచన్‌గా నిలిచారన్నారు. 51మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రేపటి నుంచి ఆరు రోజులు మార్కెట్‌కు సెలవులు

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 23: నగర వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 25 నుంచి 30 వరకు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్ష మల్లేషం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25, 26 తేదీల్లో వారాంతపు సెలవులు, 27న గురునానాక్ జయంతి, 28న చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారుల కోరిక మేరకు సెలవు ప్రకటించామని, 29,30 తేదీల్లో ఎన్నికల సందర్భంగా సెలవులు ఉంటాయని, తిరిగి వచ్చే నెల1వ తేదీన మార్కెట్‌లో యథావిధిగా క్రయవిక్రయాలు జరుగుతాయని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఓటుపై విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం




రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటుపై అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం గాయత్రి

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 23: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి విద్యా సంస్థల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అవగాహనతోపాటు కళారూపాలు, పోటీలను డీఈవో పరిశీలించారు. జిల్లాలోని 473 ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న 50,914 మంది విద్యార్థులు, 278 ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 74,786 మంది విద్యార్థులకు హామీ పత్రాలు పంపిణీ చేశారు. ఈ హామీ పత్రాన్ని ప్రతి విద్యార్థి ఇంటికి తీసుకువెళ్లి తమ కుటుంబంలో ఓటు హక్కు కలిగిన వారందరికీ తప్పకుండా చదివి వినింపించాలని సూచించారు.

## నాసా మెటీరియల్ పంపిణీ



నాసా మెటీరియల్‌తో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 23: నగరంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ పాఠశాలలో నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులకు గురువారం నాసా కిట్స్‌తో కూడిన మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్‌మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ పాల్గొన్నారు.

## రేపు ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్‌లో పీజీ స్పాట్ అడ్మిషన్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 23: నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న పీజీ కోర్సులకు శనివారం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జాకీరుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ తెలుగు, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, ఎంకాం , ఎంఎస్సీ జువాలజీ, బోటని, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో కౌన్సిలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు కళాశాల పీజీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం సుబ్రమణ్యంను సంప్రదించాలని కోరారు.

# ప్రజల హృదయాల్లో బీఆర్ఎస్సే

**కలసి కట్టుగా సాగుదాం.. కేసీఆర్‌ను సీఎం చేసుకుందాం**

**బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా**



ఖమ్మం, నవంబర్ 23: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల హృదయాల్లో బీఆర్ఎస్ ప్రతిధ్వనిస్తున్నదని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమైందని ఆ పార్టీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి ప్రదాతకు మళ్లీ ఘనంగా పట్టం కట్టేందుకు ప్రజలు పోలింగ్ తేదీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తేటతెల్లం చేశాయన్నారు. కేసీఆర్ వస్తేనే అభివృద్ధి అని లేకుంటే అధోగతేనని ప్రజలు ప్రబలంగా విశ్వషిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ సభ జరిగినా జనం తండోపతండాలుగా తరలి వచ్చి, మేము మీ వెంటే ఉన్నామని, తమ మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని అభయం ఇస్తున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభలు బ్రహ్మాండంగా విజయవంతం చేశారని ప్రకటనలో గుర్తు చేశారు. జిల్లాలో అన్ని సీట్లను బీఆర్ఎస్ కైవశం చేసుకుంటుందన్నారు. కేవలం 10 ఏళ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్ ప్రగతిని సాధించాయన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో అన్నదాతలు సగర్వంగా పెద్ద ఎత్తున పంటలు పండిస్తూ దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగారని అన్నారు. ప్రతిఒక్కరూ ఆత్మ విశ్వాసంతో ముందుకెళుతున్నారని, కాంగ్రెస్ హయాంలో కటిక చీకట్లో మగ్గిన తెలంగాణలో నేడు కేసీఆర్ వల్ల వెలుగు జిలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుతుందంటే ఆ క్రెడిట్ సీఎం కేసీఆర్ దేనన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ రాష్ట్రాన్ని చిమ్మ చీకట్లు కమ్ముకుంటాయని, అందుకే కాంగ్రెస్ పార్టీని నిలువరించా ల ప్రకటనలో పిలుపునిచ్చారు. బంగారు తెలంగాణ కావాలంటే మూడోసారి కేసీఆర్ సీఎం కావాల్సిందేనని నామా స్పష్టం చేశారు. కేసీఆర్‌కు ప్రజల ఆశీస్సులు అందివ్వాలని నామ విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చూసి తీరాల్సిందేనన్నారు. ఓట్లప్పుడు వచ్చి మభ్యపెట్టే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## రెజోనెన్స్ విద్యార్థిని వినూత్నకు 'భరతనాట్య' బిరుదు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 23: నగరంలోని రెజోనెన్స్ వీడీయోస్ కాలనీ పాఠశాల విద్యార్థిని వినూత్నకి భరతనాట్యంలో 'నాట్య చంద్రిక' బిరుదు అందజేసినట్లు డైరెక్టర్ కొలిపార నీలిమ తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్య పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్ రావు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ నీలిమ

## సర్వజ్ఞ పాఠశాలలో దంత వైద్య శిబిరం

నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో గురువారం మమత దంత కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. దంత సమస్యలు, వాటి నివారణపై విద్యార్థులకు వైద్యులు సలహాలు, సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, నీలిమ, డాక్టర్స్ అనిత, ప్రతాప్,కీర్తి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616